[This question paper contains 3 printed pages]

Roll No. | | | | | | | | | | | |

S. No. of Question Paper : **5008**

Unique Paper Code : **208288** C

Name of the Paper : **Telugu : Application of Language Skills & Literary Prose Text**

Name of the Course : **B.Com. (Hons.)**

Semester : **II**

Duration : **3 Hours** Maximum Marks : 75

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. 'అరవైయేళ్ళ ఆంధ్రసాహిత్యం'లో నిలిచే పద్యకావ్యాలను నోరి వారి వ్యాసాధారితంగా చర్చించండి.

లేదా

శ్రీ నరసింహశాస్త్రి గారు చర్చించిన నాటకాలు, నాటికలను సమీక్షించండి. 15

2. *ఒక* సాహిత్యప్రక్రియలోని రచనల గుణాగుణాలను విమర్శించండి:

(i) విమర్శ

(ii) నవల 10

3. క్రింది పారిభాషికపదాలలో ***ఐదింటికి*** తెలుగులో అర్థాలను వ్రాసి, వాక్యంలో ప్రయోగించండి:

| | | | |
|---|---|---|---|
| (i) | Annual Report | (vi) | Labour Law |
| (ii) | Black Market | (vii) | Purchaser |
| (iii) | Commercial Tax | (viii) | Settlement Deed |
| (iv) | Executive Committee | (ix) | Urbanization |
| (v) | Judicial Review | (x) | Lease |

5X3=15

4. కష్టాలలో ఉన్న పారిశ్రామికరంగం కోలుకోవటానికి తగిన సూచనలతో మంత్రిగారికి ఒక లేఖను వ్రాయండి.

లేదా

ఎలక్ట్రానిక్ పరికరాల కంపెనీ పంపిణీదారుగా ఉండటానికి మీ అర్హతలను పేర్కొంటూ ఏదైనా ఉత్పత్తి సంస్థకు అభ్యర్థనలేఖను వ్రాయండి. 15

5. ఈ క్రింది అంశాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

P.T.O.

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'ఆధార్' ప్రాజెక్ట్ తాలూకు ఫలితాలను పొందే కార్యక్రమం మొదలయ్యింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రయోజనాలని నేరుగా లబ్దిదారులకే చేర్చే పథకం తొలిదశలో దేశం మొత్తం ఎంపిక చేసిన యాభై జిల్లాలలో ఎంపిక చేసిన పథకాలని ఆధార్ కి అనుసంధానం చేసి ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. దేశంలోని ప్రతి పౌరుడికీ ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యతో కూడిన కార్డు పంపిణీ చేయడం ఆధార్ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం. కార్డు దారుడి ఫోటో, చిరునామా, ఆదాయ వివరాలతో పాటు, రెండు చేతుల వేళ్ళ ముద్రలూ కంప్యూటర్ లో నిక్షిప్తం చేస్తారు. ఫలితంగా ఎలక్ట్రానిక్ వేలిముద్రని సేకరించిన క్షణాల్లోనే సదరు వ్యక్తి గుర్తింపు నిర్ధారణ జరిగిపోతుంది. ఆధార్ కార్డులు పొందిన అనంతరం, ప్రతి కుటుంబమూ ఒక బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ బ్యాంక్ అకౌంట్ నెంబరు ను ఆధార్ వివరాలతో అనుసంధానం చేస్తారు.

ప్రభుత్వం నుంచి అందే అన్ని ప్రయోజనాలూ - పెన్షన్లు, స్కాలర్షిప్పులు మొదలు పంట భీమా, ఎరువుల సబ్సిడీ వరకూ ప్రతి ఒక్కటీ - నేరుగా లబ్దిదారుడి బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తారు. రేషన్ షాపుల్లో లబ్దిదారుల ఎలక్ట్రానిక్ వేలిముద్రలు సేకరించి, కార్డు దారులే అని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే పంపిణీ జరుగుతుంది. ప్రస్తుతం ఎంపిక చేసిన జిల్లాలో రేషన్ పంపిణీ, పెన్షన్లు, స్కాలర్షిప్పుల, ఉపాధి హామీ వేతనాల పంపిణీని ఆధార్ సమాచారం ఆధారంగా జరపబోతున్నారు.

ఇప్పుడు రేషన్ సరుకులు అందజేసేందుకు లబ్దిదారుడి ఎలక్ట్రానిక్ వేలిముద్ర ఆధారంగా జరిగే నిర్ధారణం తప్పనిసరి. కాబట్టి, బోగస్ కార్డులకు పంపిణీ కుదరదు. ఒక్కో వ్యక్తికీ ఒక్కో ఆధార్ సంఖ్య మాత్రమే ఉంటుంది కాబట్టి, ఒకటి కన్నా ఎక్కువ కార్డులు ఉన్నా ఒక్క కార్డు మాత్రమే ఉపయోగించగలరు. (ఇదే విధానాన్ని వంట గ్యాస్ సిలిండర్లకీ ప్రవేశ పెట్టేందుకు కృషి జరుగుతోంది). ఇక, మరణించిన వారి పేరుపై కేన్సిల్ కాకుండా ఉండిపోయిన కార్డులు. లబ్దిదారుడి ఎలక్ట్రానిక్ వేలిముద్ర లేకుండా సరుకుల పంపిణీ సాధ్యం కాదు కాబట్టి, ఈ కార్డులని ఉపయోగించడం ఇకపై కుదరదు. పెన్షన్లు, స్కాలర్షిప్పులు, ఉపాధి హామీ వేతనాల పంపిణీకీ ఇదే విధానం కాబట్టి, బోగస్ చెల్లింపులకి అడ్డుకట్ట పడే వీలుంది.

ప్రభుత్వం నుంచి ప్రజలకి అందే ప్రయోజనాలు నేరుగా వారి బ్యాంకు అకౌంట్లలో క్రెడిట్ అవుతాయి కాబట్టి, లబ్దిదారులు ఎవరికీ లంచాలు ఇవ్వనవసరం లేదన్నది ఏలినవారు చెబుతున్న మరో ప్రయోజనం. అయితే, వ్యవస్థలో వేళ్ళూనుకు పోయిన అవినీతి ఇంత సులువుగా రూపు మాసిపోతుందని అనుకోలేం. ఎవరి మార్గాలని వారు ఈ పాటికే వెతుక్కునే ఉంటారు. ప్రస్తుతానికి వస్తే సామాన్య

ప్రజలకన్నా, ప్రభుత్వానికి ఈ విధానం వల్ల ఎక్కువ ప్రయోజనం కనిపిస్తోంది. కార్యక్రమం పూర్తిగా అమలులోకి వచ్చాక పరిస్థితి ఎలా ఉండబోతోంది అన్నది వేచి చూడాల్సిన విషయం.

**ప్రశ్నలు**

1 ఆధార్ కార్డు లక్ష్యాలను వివరించండి.

2. ఆధార్ కార్డు వల్ల నెరవేరే ప్రయోజనాలను గూర్చి వ్రాయండి.

3. ఆధార్ కార్డు పంపిణీ వ్యవస్థలో లోపాలను పరిహరించటం ఎలాగో వ్రాయండి.

4. ఈ ప్రసంగానికి ఒక మంచి శీర్షికను నిర్ణయించండి. **4X5=20**